ఓం నమః శివాయ

- ఆది దేవతలకు ఎదురుకోలు సేవ
- మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబైన కాళేశ్వరం
- ముందురోజే మొక్కులు సమర్పించిన భక్తులు

స్వామి వారి పల్లకి మోస్తున్న భక్తులు

కాళేశ్వరం, మార్చి 7 : 'ఓం.. నమఃశివాయ.. హరహర మహాదేవ' నామస్మరణతో శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయం మార్మోగుతున్నది. మహా శివరాత్రికి ఒక రోజు ముందుగానే భక్తులు పోటెత్తారు. మహా శివ రాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం నుంచి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కాగా, రాత్రి 8 గంటలకు ఎదురు కోలుసేవ నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిపై స్వామివారిని ఊరేగించగా, మహిళలు మంగళహారతులతో ఎదురేగారు. పూజల్లో ఈవో మారుతి, ఎంపీటీసీ మమతా నాగరాజు దంపతులు, ధర్మకర్తలు అడప సమ్మయ్య, రాంరెడ్డి, శ్యాంసుందర్, మాజీ సర్పంచ్ వసంత తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

కాళేశ్వరంలో జరుగుతున్న మహా శివరాత్రి ఏర్పాట్లను భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఈవో మరుతి, సీఐ రాజేశ్వర్ రావు, ఎస్సై భవానీసేన్‌తో కలిసి గురువారం పరిశీలించారు. కాగా, మహా శివరాత్రి ఉత్సవాలకు 250 మందితో భద్రతా చర్యలు చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ నరేశ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కాళేశ్వరంలోని పలు ప్రాంతాలను పరిశీలించి పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

భూపాలపల్లి రూరల్, మార్చి 7 : మహిళలు క్రీడలతో పాటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని భూపాలపల్లి సింగరేణి ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తుకారాం క్రీడలను ప్రారంభించి మాట్లాడారు.

పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతూ ఉన్నత పదవులను పొందుతున్నారని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం రోజున జీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డీవైపీఎం శ్యామ్ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, సేవా కోఆర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తాటాకు చప్పళ్లకు భయపడం

- బీఆర్ఎస్‌ది 20 ఏండ్ల ఉద్యమ చరిత్ర
- బరితెగించి నిలబడితే కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోతుంది
- నోటికొచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలి
- లేదంటే ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారు
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, మార్చి 7 : తాటాకు చప్పుళ్లకు, అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు, బెదిరింపులకు భయపడమని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌కు 20 ఏళ్ల ఉద్యమ చరిత్ర ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గండ్ర మాట్లాడుతూ వైస్ చైర్మెన్ ఎన్నిక జరగకుండా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు పాల్గొనకుండా ఎన్నో ప్రలోభాలకు, బెదిరింపులకు గురిచేశారని, పార్టీ మారాలని ఒత్తిడి చేశారన్నారు. గురువారం నాటి ఎన్నికను వాయిదా వేయించడానికి కౌన్సిలర్ హరిబాబు అరెస్ట్‌కు యత్నించారని తెలిపారు. హరిబాబును అరెస్ట్ చేయకుండా కోర్టు నుంచి ఆర్డర్ తీసుకొని రావడంతో ఎన్నిక యథావిధిగా జరిగి బీఆర్ఎస్ గెలిచిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అధికార గర్వంతో నోటికొచ్చినట్లు మాట్లాడడం మానుకోవాలని, లేదంటే నియోజకవర్గ ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడొద్దని, 24 గంటలు వారికి, ప్రజలకు అందుబాటులో ఉంటానని గండ్ర హామీ ఇచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, మాజీ ఎంపీపీ కళ్లెపు శోభా రఘుపతిరావు, నాయకులు మందల విద్యాసాగర్‌రెడ్డి, జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్ రెడ్డి, బండారి రవి, సింగనవేణి చిరంజీవి, బీబీ చారి, పోలుసాని లక్ష్మీనరసింహారావు, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కరాటే శ్రీనివాస్, జుమ్ములాల్, మేనం రాజేందర్, దిలీప్, శేఖర్, సుధాకర్, అశోక్, బిల్లా అశోక్‌రెడ్డి, నలిగేటి సతీశ్‌కుమార్, కౌన్సిలర్లు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

నా విజయం బీఆర్ఎస్ కౌన్సిలర్లకు అంకితం

అధికార పార్టీ నాయకులు ఎన్నో ప్రలోభాలకు గురి చేసినా, బెదిరింపులకు పాల్పడ్డా వాటిని అధిగమించి నా గెలుపునకు సహకరించిన బీఆర్ఎస్ కౌన్సిలర్లకు రుణపడి ఉంటాను. నా విజయాన్ని వారికి అంకితం చేస్తున్నా.

–గండ్ర హరిశ్‌రెడ్డి
మున్సిపల్ వైస్ చైర్మన్

ఎన్నో బెదిరింపులు వచ్చాయి

వైస్ చైర్మన్ ఎన్నికలో పాల్గొనవద్దని ఎన్నో బెదిరింపులు వచ్చాయి. బీఆర్ఎస్‌పై నిబద్ధతతో, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై ఉన్న అభిమానంతో ఎన్నికలో పాల్గొని హరీశ్‌రెడ్డిని గెలిపించుకున్నాం. బీఆర్ఎస్‌ను వీడేది లేదు. జీవితాంతం గండ్ర నాయకత్వంలో పార్టీ కోసం పనిచేస్తాం.

– మేకల రజితామల్లేశ్,
23వ వార్డు కౌన్సిలర్

ములుగు రూరల్ : ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న దళితులు

దళిత బంధు నిధులు విడుదల చేయాలి

మూతికి నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన

ములుగురూరల్/ మంగపేట/ ఏటూరునాగారం/ వెంకటాపూర్, మార్చి 7 : రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ములుగు, మంగపేట, ఏటూరునాగారం, వెంకటాపూర్ మండలాల్లో లబ్ధిదారులు మూతి, కళ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన తెలిపారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోగిల మహేశ్ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నినదించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడారు. ఆర్థిక అసమానతలకు గురైన దళితులను ఆదుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశపెట్టిందన్నారు. తొలివిడుత లబ్ధిదారులకు ఇవ్వగా, రెండో విడుత కలెక్టర్ నియోజకవర్గంలో 1,100 మందిని ఎంపిక చేసిందన్నారు. గ్రౌండింగ్ పూర్తయి డబ్బులు పడే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చిందని అన్నారు. ఈ క్రమంలో తాత్కాళికంగా ప్రక్రియను నిలిపివేశారని, ఇప్పటి వరకు నిధులు విడుదలలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల లోపు కలెక్టర్ ఖాతాలో ఉన్న రూ.26.49 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో దళితబంధు రాష్ట్ర సాధన సమితి కో ఆర్డినేటర్ మడికొండ రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, నాయకులు దర్శనాల సంజీవ, జరిగె నర్సింహారావు, జన్నారపు శ్రీనివాస్, చింత మల్లయ్య, చింత రాజు, కాకి భాస్కర్, రత్నం ప్రవీణ్, మంగపేట మండల అధ్యక్షుడు బియ్యం శ్రీను, ఉపాధ్యక్షుడు జయరాజు, ఏటూరునాగారంలో కుమ్మరి చంద్రబాబు, రామకృష్ణ, ముత్తయ్య, తిరుపతి, రాజేశ్, సారయ్య, శ్రీరామ్, పద్మ, వెంకట్‌నర్సయ్య, లాలయ్య, రవీందర్, వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటలో రాష్ట్ర నాయకులు జనగాం రవి, నాయకులు దశరథం, తిరుపతి, రవి, భద్రయ్య, లచ్చులు, సురేశ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కాటారం, మార్చి 7 : మండలంలోని 59 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య పంపిణీ చేశారు. ఇందులో 55 కల్యాణ లక్ష్మి, నాలుగు షాదీముబారక్ చెక్కులు అందజేసినట్లు ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీటీసీలు జాడి మహేశ్వరి, మహేశ్, రవీందర్ రావు, రవి, కొట్టె శ్రీహరి, ప్రభాకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రగళ్లపల్లిలో ఘనంగా ఎదుర్కోలు ఉత్సవం

వాజేడు, మార్చి.07 : మండలంలోని ప్రగళ్లపల్లిలో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కాశీఉమారామలింగేశ్వరస్వామి శివాలయంలో గురువారం రాత్రి శివ పార్వతులకు ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కల్యాణమహోత్సవం, శనివారం దొంగలదోపు, ఆదివారం వసంత సేవతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ తెలిపింది. ఇందుకోసం చలువ పందిళ్లు వేసి, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

శివ పూజకు వేళాయె..

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

వెంకటాపూర్, మార్చి 7 : రామప్ప దేవాలయంలో నేటి నుంచి మూడు రోజుల పాటు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. మూడు రోజులు జరిగే ఉత్సవాలకు సుమారు లక్ష మంది వరకు రామలింగేశ్వరుడిని దర్శించుకోనున్నారు. ఇందుకోసం ఆలయంలో క్యూలైన్, లైటింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష్, అదనపు కలెక్టర్ శ్రీజ, ఏఎస్పీ సంకీర్త్, అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. గురువారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అలరించనున్న కల్యాణం, సాంస్కృతిక కార్యక్రమాలు, అగ్నిగుండాలు

శివపార్వతుల కల్యాణం, సాంస్కృతిక కార్యక్రమాలు, అగ్నిగుండాలను తిలకించడానికి సుమారు 50 వేల మంది ప్రతి సంవత్సరం రామప్పకు వస్తారు. ఆలయ పూజరులు ప్రత్యేక పూజల అనంతరం నిప్పుల్లో ముందుగా పూజారులు నడిచాక భక్తులు నడవడం ఆనావాయితీ. శుక్రవారం సాయంత్రం ఆరుగంటల నుంచి శనివారం ఉదయం ఆరు గంటల వరకు భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక శాఖ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.

బాలకుమారస్వామి జాతర ప్రారంభం

ములుగురూరల్, మార్చి 7 : ములుగు మండలం అంకన్నగూడెం గ్రామంలో గురువారం బాలకుమారస్వామి జాతర ప్రారంభమైంది. తాడ్వాయి మండలం కొడిశాల గ్రామంలోని బిట్రుగుట్ట నుంచి కొటెం వంశానికి చెందిన పూజారులు కాలి నడకన అంకన్నగూడేనికి బాలకుమారస్వామిని తీసుకువచ్చారు. గ్రామస్తులు ఎదురెళ్లి బిందెలతో నీళ్లు ఆరబోసి కోరికలు నెరవేరాలంటూ వరాలు పట్టారు. ఆలయం వద్దకు దేవుడి వచ్చిన అనంతరం వడ్డెలు అల్లెం వంశీయులు సంప్రదాయ పూజలు చేసి ప్రతిష్టించారు.

ఓటు విలువ ఎంతో గొప్పది

ములుగురూరల్, మార్చి 7 : ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో గొప్పదని డీఆర్‌డీఏ ఏపీడీ బాలస్వామి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్ ఆధ్వర్యంలో సెర్ప్ ఉద్యోగులు, సిబ్బందితో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఏపీడీ పాల్గొని ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మత, వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం సతీశ్, ఏపీఎం పాషా, సీసీలు జవహర్, చంద్రమౌళి, బీమ, విజయ, సునీత, విజయలక్ష్మి, వీవోఏలు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

మేడారంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

తాడ్వాయి, మార్చి 7 : మేడారం పరిసరాల్లో పంచాయతీ అధికారులు పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. జాతర ముగిసిన తర్వాత కూలీలతో పారిశుధ్య పనులు పూర్తి చేశారు. అనంతరం కూడా భక్తులు తరలివస్తుండడంతో ఆహార పదార్థాలు, జంతు కళేబరాలు పేరుకుపోయాయి. దీంతో ఈగలు వృద్ధి చెంది స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ కార్యదర్శి కొర్నిబెల్లి సతీశ్‌కుమార్ స్థానికులతో పాటు ఇతర మండలాలకు చెందిన పారిశుధ్య కార్మికులను నియమించి గద్దెల పరిసరాలతో పాటు జంపన్నవాగు, చిలకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వ్యర్థాలను తొలగిస్తూ ఊగలు వృద్ధి చెందకుండా మందు పిచికారీ చేయిస్తున్నారు.

పరిసర గ్రామాల్లో జ్వర సర్వే

మేడాం పరిసర గ్రామాల్లో గురువారం వైద్య సిబ్బంది ఇంటింటా జ్వర సర్వే నిర్వహిస్తున్నారు. తాడ్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారి రణధీర్ సిబ్బందితో ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మందులు పంపిణీ చేశారు. సమస్య ఎక్కువగా ఉంటే మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలోని వైద్య శిబిరానికి వచ్చి చికిత్స తీసుకోవాలని సూచించారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

ములుగురూరల్, మార్చి 7 : జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఈ నెల 11 నుంచి 24వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో వైద్య సిబ్బంది కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించాలని రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ జీ రవికాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోరిక రవీందర్ అన్నారు. గురువారం డీఎంహెచ్‌వో సమావేశ మందిరంలో జిల్లాలోని నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఇంటింటా తిరుగుతూ మొద్దు బారిన స్పర్శలేని మచ్చలు ఉన్న వారితో పాటు అనుమానితులను గుర్తించాలన్నారు. యుక్త వయస్సు గల వారితో పాటు ఇతరుల్లో కుష్ఠు వ్యాధి లక్షణాల కేసులు పెరుగుతున్న దృష్ట్యా అదుపు చేసే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత ఈ సర్వే కార్యక్రమానికి సహకరించాలని సూచించారు. డిప్యూటీ పీఎంవోలు సాంబయ్య, సంజీవరావు, జయాకర్, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- పైప్ లైన్లు, బోర్‌వెల్‌ల మరమ్మతులు చేపట్టాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

మాట్లాడుతున్న భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, మార్చి 7 : వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులకు సూచించారు. పైప్ లైన్లు, బోర్‌వెల్‌ల మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులిచ్చిన పనులను తక్షణమే చేపట్టాలని, జాప్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో తాగునీటి సమస్య ఏర్పడితే ఎంపీడీవోలను బాధ్యులను చేస్తామని, గ్రామ పంచాయతీల వారీగా అందుబాటులో ఉన్న నిధులపై నివేదికలు అందజేయాలన్నారు. మండలంలోని మంచినీటి వనరులపై అవగాహన కలిగి ఉండాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీఆర్డీవో నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీపై సంతకం చేసిన కలెక్టర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టరేట్‌లో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఇన్‌వెస్ట్ ఇన్ ఉమెన్.. యాక్సిలరేట్ ప్రోగ్రెస్' సిగ్నేచర్ క్యాంపెయిన్ ఫ్లెక్సీపై కలెక్టర్ భవేశ్ మిశ్రా సంతకం చేశారు. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళ, శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

9న జాబ్ మేళా

భూపాలపల్లి రూరల్, మార్చి 7 : భూపాలపల్లి శ్రీ చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 9న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ మూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంక్ అధీకృత రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ మేళాకు ఏదైనా డిగ్రీ పూర్తిచేసి, 26 ఏళ్లలోపున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభ్యర్థులు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 9701011801 నంబర్‌ను సంప్రదించాలని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

టేకుమట్ల, మార్చి7 : మానసిక స్థితి సరిగా లేక మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పేర వేన మధుకర్ (50) గురువారం చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం మధుకర్ భార్య సారక్క నాలుగేళ్ల క్రితం మృతి చెందగా అప్పటి నుంచి మానసికంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం చింత చెట్టుకు ఉరి వేసుకున్నాడు. మృతుడి కుమారుడు రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

గుమ్మడిదొడ్డి గ్రామస్తులు, వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

వాజేడు, మార్చి 7 : అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులకు సూచించారు. వారం రోజులుగా మండలంలోని గుమ్మడిదొడ్డి చెందిన ప్రజలు మొకాళ్లు, కీళ్ల నొప్పులు, జ్వరాలతో ఇబ్బందులు పడుతుండగా గురువారం ఆమె గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులు, వైద్యాధికారులతో మాట్లాడారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించడంతో పాటు గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రత్యేక వైద్యబృందాల పర్యవేక్షణలో మరోసారి రక్త నమూనాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలకేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించి ల్యాబ్‌ను పరిశీలించారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని సూచించారు. జగన్నాథపురం వై జంక్షన్ మూలమలుపు నుంచి వెంకటాపురం వెళ్లే రహదారిని పరిశీలించారు. వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

గుమ్మడిదొడ్డిలో వైద్య పరీక్షలు

కలెక్టర్ పర్యటన నేపథ్యంలో జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు సిబ్బంది గ్రామస్తుల నుంచి రక్త నమూనాలు సేకరించి వైద్యం అందించారు. 60మందికి పైగా నొప్పులు, జ్వరాలతో బాధపడుతున్నట్లు గుర్తించినట్లు వైద్యాధికారి కొమురం మహేందర్ తెలిపారు. శుక్రవారం మరో వైద్యబృందం వస్తుందని అందరికీ చికిత్స అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో శ్రీకాంత్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి రేఖశ్రీ, వైద్యాధికారులు మధుకర్, రహేల్, నిఖిల్, సీహెచ్‌వో సూర్యప్రకాశ్, హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు
- టేకుమట్లలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులతో ఎమ్మెల్యే

టేకుమట్ల, మార్చి 7 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో 30 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం 6 గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. అనంతరం మండలంలోని సోమనపల్లి, ఆరెపల్లి, గుమ్మడవెల్లి, రామకృష్ణపూర్(వీ) గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోటగిరి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

వాజేడు, మార్చి 7 : ఛత్తీస్‌గఢ్ నుండి వెంకటాపురం వైపు వస్తున్న బస్సులో గంజాయి తరలిస్తున్న ఇద్దరిని వాజేడు పోలీసులు పక్కా సమాచారంతో అరెస్టు చేశారు. వెంకటాపురం సీఐ బండారు కుమార్, వాజేడు ఎస్సై చావళ్ల వెంకటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. మండలంలోని జగన్నాథపురం వై జంక్షన్ వద్ద గురువారం వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్ నుంచి వెంకటాపురం వైపు వస్తున్న ప్రయివేట్ బస్సును ఆపి తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 500 గ్రాముల గంజాయి దొరికొంది. నిందితులకు గం జాయి సేవించే అలవాటు ఉందన్నారు. నిందితులు మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన బోనగిరి సాయికుమార్, వెంకటాపురం మండలాకి చెందిన మైనర్ బాలుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. రూ.11,750 విలువగల 500 గ్రాముల గంజాయి, ఫోన్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

మహిళలు దృఢసంకల్పంతో ముందుకు సాగాలి

ములుగులో జడ్జిలను సన్మానిస్తున్న మహిళా న్యాయవాదులు

ములుగురూరల్/ వెంకటాపూర్, మార్చి 7 : మహిళలు ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో రాణిస్తూ ధృడసంకల్పంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలితశివజ్యోతి అన్నారు. గురువారం కలెక్టరేట్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. మహిళ ఆపదలో ఉంటే తోటి మహిళలు అండగా నిలిచి మనోధైర్యాన్ని నింపాలని సూచించారు. మహిళల కోసం ఎన్నో చట్టాలున్నాయని, ప్రతీ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తి లలిత శివజ్యోతితో పాటు సీనియర్ సివిల్ జడ్జి టీ మాధవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సౌఖ్యను మహిళా న్యాయవాదులు శాలువాలతో సత్కరించారు. అదనపు కలెక్టర్ శ్రీజ, డీడబ్ల్యూవో స్వర్ణలతలెనిన్, పిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డీ రామ్మోహన్‌రెడ్డి, పరిపాలనాధికారి అనూప్‌కుమార్, అదనపు పబ్లిక్ ప్రాస్క్యూటర్ బీ శ్యామ్‌ప్రసాద్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మేకల మేందర్, న్యాయవాదులు వేణుగోపాలాచారి, వినయ్‌కుమార్, రవీందర్, స్వామిదాస్, రాజ్‌కుమార్, రాజేందర్, మహిళా న్యాయవాదులు బెక్కం నవత, పీ అర్చన, కే సుస్మిత, రజిత పాల్గొన్నారు. వివిధ శాఖల మహిళా అధికారులు పాల్గొన్నారు. ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే మల్లేశం ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థినులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి వారిని శాలువాలతో సత్కరించి బహుమతులను అందించారు. వెంకటాపూర్ మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు లకావత్ శ్రీనివాస్‌నాయక్ అధ్యక్షతన నిర్వహ